అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి




**విశ్వసేన వాయిస్, జులై 16, భద్రాద్రి కొత్తగూడెం:** బుధవారం పి డి ఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని జూనియర్ డిగ్రీ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి ఉత్తరాలు వ్రాయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి ప్రధాన ఎజెండాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చిన హామీలను మర్చిపోయింది అన్నారు. దాదాపు రాష్ట్రంలో 8,000 కోట్ల స్కాలర్ షిప్, రియంబర్స్ మెంట్ లు పెండింగ్ లోనే ఉన్నాయని అన్నారు. స్కాలర్ షిప్స్, రియంబర్స్ మెంట్ లు విడుదల చేయని కారణంగా డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించడానికి డబ్బులు ఉన్నాయి కానీ విద్యార్థులకు రియంబర్స్ మెంట్ ఇవ్వడానికి డబ్బులు లేవని విమర్శించారు. విద్యారంగం నిర్లక్ష్యం చేస్తే కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ లు విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు ఈ.ప్రశాంతి, నాయకులు పి.ప్రవళిక, నరేష్, సిద్ధు, రాము, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.




# పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

## పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల అశోక్



**విశ్వసేన వాయిస్, జులై 16, తిరుమలాయపాలెం:** పదవి లో ఉన్నప్పుడు చేపట్టిన సంస్కరణలు, నిర్ణయాలతో పది మందికి మేలు జరగాలని కోరుకునే వ్యక్తి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల అశోక్ అన్నారు. అలాంటి వ్యక్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుగుదల చూసి ఓర్వలేక చేస్తున్న జగదీశ్ రెడ్డి ఖబడ్దార్. పొంగులేటి చరిత్ర ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు, నిత్యం ప్రజలతో మమేకమయ్యే మంత్రి పై నిందలు వేస్తారా, పొంగులేటి పై మరోసారి ఎలాంటి వ్యాఖ్యలు చేసిన ఊరుకునేది లేదని కొప్పుల అశోక్ హెచ్చరించారు.

# రాజ్యాంగ మూలాలు కాపాడే బాధ్యత యువతపై ఉంది

## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఫహీమ్ దాదా







**విశ్వసేన వాయిస్, జులై 16, కొత్తగూడెం:** కొత్తగూడెం లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాజ్యాంగ మూలాలు కాపాడాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని, కళ్ళకు నల్ల బ్యాడ్జీలు కట్టుకొని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే, ఫహీమ్ దాదా మాట్లాడుతూ దేశంలో 11 సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న బిజెపి సర్కార్ నిరుద్యోగ యువతకు మొండిచేయి చూపెడుతుందని, విద్యా చట్టం 2020 తో పేద బడుగు బలహీన విద్యార్థులకు విద్య దూరం చేసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, బేటి బచావో బేటి పడావో అనే నినాదం చెబుతున్న మోడీ ప్రభుత్వం నేడు ఈ దేశంలో ఆ భేటీకే రక్షణ లేకుండా పోతుందని దేశంలో ఎక్కువ రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ ఇదే దుస్థితి అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగ యువతకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తాను అని చెప్పి మాట తప్పిందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ భృతి కూడా నిరుద్యోగ యువతకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూమ్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మోతే కృష్ణ, నాయకులు జావిద్, దబ్బేటి వంశీ, రవి, అష్రాఫ్, బాలు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

